RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 91 | పేజీలు : 4 | శనివారం 3 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



తెలంగాణలో అపార్ట్‌మెంట్లకు ఫైర్ ఎన్ఓసీ.. 24 మీటర్ల వరకు మినహాయింపు

అభివృద్ధికి 3ఎస్ మంత్రం

చంద్రబాబుకు ఇప్పుడు యంగ్ హార్డ్ వేర్ టీమ్ అండగా ఉంది

పాన్ ఐఐటీ సమ్మిట్ లో మంత్రి లోకేశ్

విజయవాడలో 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026

హాజరైన మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని ఉద్ఘాటన



అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం అనే బలమైన సాఫ్ట్‌వేర్‌కు, యువతతో నిండిన చురుకైన హార్డ్‌వేర్ టీమ్ ఇప్పుడు అండగా నిలిచిందని, ఈ అరుదైన కలయికతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో జరిగిన 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026'లో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి తమ వంతు సహకారం అందిస్తామని, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఏపీని మార్చడమే తమ ఉమ్మడి లక్ష్యమని అన్నారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం 4.0 ఆపరేటింగ్ సిస్టమ్‌తో మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నారు. - మిగతా3లో

బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఏపీ ప్రభుత్వం




అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసిన సంగతి తెలిసిందే. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో తాము కట్టుబడి ఉన్నట్లు ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు.



సుప్రీం తీర్పు తర్వాతే మున్సిపల్ ఎన్నికలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్లిన ఏపీ ప్రభుత్వం
- బీసీ రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న నారాయణ
- గత ప్రభుత్వం వల్లే అమరావతి అభివృద్ధి ఆగిపోయిందని విమర్శ

స్థానికానికి లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి



వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

గత రెండున్నరేళ్లుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు లీగల్ సెల్ గట్టిగా అండగా నిలిచింది

నామినేషన్ల దాఖలు, స్క్రూటినీ, పోలింగ్ సందర్భంగా ఎదురయ్యే సమస్యలపై వెంటనే స్పందించే వ్యవస్థ ఉండాలి

రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది



- నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు
- రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు
- ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ లేని సిటీ అని ఎద్దేవా

హైదరాబాద్

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసిందని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి - మిగతా3లో

ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ కొనుగోలు చేసి ప్రయాణించిన తెలంగాణ మంత్రులు

- డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు
- బస్సులో బేగంపేట మెట్రోకు చేరుకున్న మంత్రులు
- జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణం



తెలంగాణకు అమిత్ షా..

- రేపు మెదక్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటన
- ఒక రోజు పర్యటన కోసం తెలంగాణకు వస్తున్న అమిత్ షా
- ప్రతిమ కాలేజీ వేడుకల్లో పాల్గొననున్న అమిత్ షా
- విద్యార్థులతో అమిత్ షా ముఖాముఖి కార్యక్రమం
- సాబర్ డెయిరీ ప్లాంట్ పనుల ప్రారంభోత్సవానికి హోంమంత్రి

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

- ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి
- సైబర్ క్రైమ్‌కు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన
- ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారు
- అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదు
- ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలి



హైదరాబాద్

డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి - మిగతా3లో

రూ.3.25 లక్షల కోట్ల డీల్

- 114 రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలుకు రంగం సిద్ధం
- ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి 114 యుద్ధ విమానాల ఒప్పందం ఖరారు
- రూ.3.25 లక్షల కోట్లతో ఫ్రాన్స్‌తో మరో రఫేల్ డీల్‌కు మార్గం సుగమం
- స్వదేశీ ఏఎంసీఏ ప్రాజెక్టు ఆలస్యమైతే ఇతర విమానాలనూ పరిశీలిస్తామన్న వాయుసేన
- దేశీయంగా ఫైటర్ జెట్ ఇంజన్‌ను తయారు చేయడమే కీలకమని స్పష్టీకరణ
- రఫేల్ ఒప్పందంతో పాటు స్వదేశీ తేజస్ కార్యక్రమం కూడా కొనగింపు



సీమ వార్త సాయంకాలం

శనివారం 3 అక్టోబర్ 2026

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

గోరంట్ల అన్న క్యాంటిన్ ఓపెనింగ్‌కు... హోం మినిష్టర్ రాక

మంత్రి సవితమ్మ సొంత ఖర్చు తో ఏర్పాటు...ఈ నెల 6 న ప్రారంభం.

పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చిన...

టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.



గోరంట్ల అక్టోబర్ 3 సీమ వార్త సాయంత్రం.

గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద ఈనెల 6న మంత్రి సవితమ్మ స్వంత ఖర్చుతో నిర్మించి ప్రారంభిస్తున్న అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర హోం మినిస్టర్ అనిత ముఖ్యఅతిథిగా రాబోతున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం రోజున పట్టణ చివర విజయ్ కుమార్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మత్తు లేని సమాజంకై...

జీరో డ్రగ్స్ లక్ష్యం..!!

.....డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

....విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

.....మహిళల భద్రత, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి :: మంత్రి సవిత.

.... మంత్రి సవితమ్మ సొంత ట్రస్టు నిధులతో.... పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నిర్మాణం.





పెనుకొండ అక్టోబర్ 3 సీమ వార్త సాయంత్రం.









రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితలి పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని కోరారు.పెనుకొండలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం సమీపంలో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత నిధులతో నిర్మించిన పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆపరేషన్ త్రిశూల్--అవేర్‌నెస్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు హాజరయ్యారు.డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. - మిగతా3లో

ఆహ్లాదం, ఆనందం ప్రజల సొంతం..!!

....పెనుకొండలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సవితమ్మ

....రూ.20 కోట్లతో హెచ్ఏఎం నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ పనులు

....సొంత నిధులతో రూ.5 లక్షలతో నిర్మించిన పార్కు ప్రారంభం.

.....మరో రెండు చోట్ల రూ.30 లక్షలతో సీసీ రోడ్లకు భూమిపూజ



పెనుకొండ అక్టోబర్ 3 సీమ వార్త సాయంత్రం.

పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పెనుకొండలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవితమ్మ ప్రారంభించడంతో పాటు, మరికొన్ని అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. పెనుకొండలోని చావిడి వద్ద ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు మంత్రి సవితమ్మ తన సొంత నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన పార్కును ప్రారంభించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు విశ్రాంతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ పార్కును ఏర్పాటు చేశారు. అనంతరం రామాలయం స్ట్రీట్ వద్ద రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు - మిగతా3లో

కరువు సీమకు కల్ప వృక్షం ఆర్డిటి..!!

.....విద్యాభివృద్ధికి ఆర్‌డీటీ సేవలు మరువలేనివి

.....కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలకు ఆర్‌డీటీ ఒక కల్పవృక్షం

.....విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

....ఆర్డిటీకి ఎఫ్ సీ ఆర్ ఏ పచ్చేలా తాను కూడా కొంత భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నా.

....సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆర్డిటీకి ఎఫ్ సీ ఆర్ ఏ మంజూరు.

....బీడు పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆర్డిటి సహకారంతో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

పుట్టపర్తి అక్టోబర్ 3 సీమ వార్త సాయంత్రం

రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, చిన్నారులు, రైతులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి ఆర్‌డీటీ సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలకు ఆర్‌డీటీ ఒక కల్పవృక్షంలా అండగా నిలుస్తోందని కొనియాడారు. బీడుపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో ఆర్‌డీటీ సహకారంతో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు విద్యను కొనసాగించేందుకు ఆర్‌డీటీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదన్నారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా పాఠశాలలకు హాజరు పెరగడంతో పాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందని - మిగతా3లో



సీమ వార్త సాయంకాలం
శనివారం 3
అక్టోబర్ 2026

కరువు సీమకు కల్ప వృక్షం ఆర్డిటి..!!

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు.ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ మంజూరు ప్రక్రియలో అసెంబ్లీ లో ఈ సమస్య ను సీఎం చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి బాధ్యత గా తాను భాగస్వామిగా పాలు పంచుకోవడం ,ఉమ్మడి అనంతపురం జిల్లా కు చెందిన మిగతా ప్రజా ప్రతినిధుల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్డిటీకి ఎఫ్ సీ ఆర్ ఏ వచ్చేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సాధించిన విజయాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. ఆర్డీటీ సంస్థకు కేంద్ర ప్రభుత్వ సహకారం కొనసాగేందుకు కృషి చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. అందుకు ఆ సంస్థ యాజమాన్యానికి,సిబ్బందికి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానంలో దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా అనేక సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు.విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రూ.10,120 కోట్లతో తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పేదల అభ్యున్నతి, మహిళా--శిశు సంక్షేమం, నీటి సంరక్షణ, పండ్ల తోటల పెంపకం, పేదల ఆరోగ్య భద్రత, జీవనోపాధుల కల్పన వంటి అనేక రంగాల్లో ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్, మంచు ఫెర్రర్, విశాల ఫెర్రర్‌తో పాటు ఆర్డీటీ ఉద్యోగులు, సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.



మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రగతిలో ఆర్డీటీ సంస్థ పాత్ర ఎంతో కీలకమన్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతాల్లో విద్య, వైద్యం, నీటి సంరక్షణ, వ్యవసాయం, ఉపాధి, మహిళా సాధికారత వంటి రంగాల్లో ఆర్డీటీ అందిస్తున్న సేవలు వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. గతంలో ఎలాంటి సౌకర్యాలు లేనప్పటికీ ఎంతో కష్టపడి తాము విద్యలో రాణించామని అందుకే తాము అత్యుత్తమ పదవులను పొందామని గుర్తు చేశారు. చదువు కుంటే ఎక్కడైనా రాణించ వచ్చునని ఏదైనా సాధించగలుగుతామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆర్డిటి అందించిన సైకిళ్లు పేద విద్యార్థులకు ఎంతో వరం అన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. బీడుపల్లి పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయక్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా బీడుపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల లోని సుమారు 68 మంది విద్యార్థులకు ఆర్ డి టి సంస్థ ద్వారా రూ 4 లక్షల రూపాయల వ్యయంతో అందించిన సైకిళ్లను పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డీఈవో కిష్టప్ప, ఆర్డిటి సంస్థ ప్రతినిధులు మోహన్ మురళి , హనుమంతప్ప సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు,స్కూల్ కమిటీ చైర్మన్ తిరుమలేశు వైస్ చైర్మన్ లావణ్య భాయి ఎంఈఓ అబ్దుల్ మాలిక్ , స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్డీటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదం, ఆనందం ప్రజల సొంతం..!!

-మొదటిపేజీ తరువాయి

పనులకు మంత్రి భూమిపూజ చేశారు. అలాగే భోగసముద్రం చెరువు వద్ద రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

రూ.20 కోట్లతో పట్టణ అభివృద్ధి పనులు

అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు హెచ్ఏఎం (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) నిధులతో పెనుకొండ పట్టణంలో రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి సవితమ్మ శంకుస్థాపన చేసి శిలాపలకంను ఆవిష్కరించారు . ఈ నిధులతో పట్టణ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, సెంట్రల్ డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ పెనుకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పట్టణంలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మత్తు లేని సమాజంకై ... జీరో డ్రగ్స్ లక్ష్యం..!!

-మొదటిపేజీ తరువాయి

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు, క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. యువతకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటోందని, స్థానికంగా పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకోవాలని అన్నారు.

మహిళల రక్షణ బాధ్యత అందరిదీ

మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి సవిత అన్నారు. మహిళలను గౌరవించాలని, వారి రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసుకోవాలని మంత్రి అన్నారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఫోన్లను ఉపయోగిస్తూ చదువు, క్రీడలు, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.జీరో డ్రగ్స్, మహిళలకు భద్రత, రోడ్డు భద్రతలిలి లక్ష్యంగా ప్రజలు, యువత కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీలోనే....ప్రాథమిక విద్య,సంపూర్ణ ఆరోగ్యం లభ్యం.

....మందలపల్లిలో ఘనంగా అంగన్వాడి ఉత్సవం -- పోషణ మాసోత్సవం.

సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి. సుబ్బారెడ్డి.





గోరంట్ల అక్టోబర్ 3 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలంలోని మందలపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, చిన్నారులు--గర్భిణులు--బాలింతల ఆరోగ్యం, సమతుల్య ఆహారం మరియు పోషకాహార ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో అంగన్వాడి ఉత్సవం మరియు పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోరంట్ల మండలం సింగిల్ విండో అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, గోరంట్ల మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మందలపల్లి సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, సుబ్బా రెడ్డి భాస్కర్ రెడ్డి, బీజేపీ జిల్లా మీడియా ఇంచార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు .

ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య అవగాహన, ఎదుగుదల పర్యవేక్షణ వంటి అనేక సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నారుల ఎదుగుదలకు, గర్భిణులు మరియు బాలింతల ఆరోగ్యానికి ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు కలిగిన సమతుల్య ఆహారం ఎంతో అవసరమని వివరించారు. ఇంట్లో అందుబాటులో ఉండే పప్పులు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు తదితరాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.గోరంట్ల సింగిల్ విండో అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన ఆహార పదార్థాలని, జొన్నలు, రాగులు, కొర్రలు, సజ్జలు వంటి చిరుధాన్యాలను రోజువారీ ఆహారంలో వినియోగించడం ద్వారా పోషక విలువలను పెంచుకోవచ్చని తెలిపారు. గోరంట్ల మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, మహిళలు మరియు పిల్లల సంక్షేమానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. పోషకాహారంపై ప్రతి కుటుంబం అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.టీడీపీ సీనియర్ నాయకులు జయరాం రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలికి మంచి ఆహారపు అలవాట్లు ఎంతో ముఖ్యమని, పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.సుబ్బారెడ్డి మాట్లాడుతూ పూర్వకాలంలో మన పెద్దలు వినియోగించిన సంప్రదాయ, ప్రాచీన వంటకాల్లో అనేక పోషక విలువలు ఉన్నాయని, స్థానికంగా లభించే పదార్థాలతో తయారు చేసే సంప్రదాయ వంటకాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, మహిళలకు నిరంతరం సేవలందిస్తున్న సిబ్బంది సేవలను గుర్తిస్తూ ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి, చంద్రకళ, పద్మలత, సుజాత, సౌమ్య, పద్మాబాయి, సహాయకురాలు శ్రావణిలను పంచాయతీ నాయకులు ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్థాయిలో మహిళలు, చిన్నారులతో నిరంతరం అనుసంధానమై పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మీడియా ఇన్‌చార్జి శ్రీనివాసులు, కూటమి నాయకులు చలపతి, ప్రభాకర, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రియాంకతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై వినతి.



గోరంట్ల అక్టోబర్ మూడు సీమ వార్త సాయంత్రం. వైద్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారి న్యాయమేనా కోర్కెల సాధన కోసం గోరంట్ల మెడికల్ ఆఫీసర్ వినోద్ కు వినతి పత్రం అందజేశారు కాంట్రాక్ట్ ఉద్యోగులు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మెడికల్ ఆఫీసర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ నాగరాజు, తులసి దేవి, మనోహర్, అరుణ్ కుమారి,పిరి భాయ్, రూమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ప్రారంభంలో.....

ప్రతి ఒక్కరూ బాగమవుదాం.

ఈనెల 6న గోరంట్లలో అన్న క్యాంటీన్ ప్రారంభం.

వెలుగు కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన టిడిపి మండల కన్వీనర్.



గోరంట్ల అక్టోబర్ 3 సీమ వార్త సాయంత్రం. వెలుగు ఆఫీస్ లో యానిమేటర్లలి తో గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణం లో మంత్రి సవితమ్మ సొంత నిధులతో అన్నకేంటిన్ఈ నెల 06 వ తేదీన మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ ఆరవ తేదీన ప్రారంభం గానున్న అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని భాగస్వామ్యం అవుదామని మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్,పాలసముద్రం,వానవోలు, సింగల్ విండో అధ్యక్షులు, బెల్లలచెరువుచంద్ర, గోరంట్ల టౌన్ 6మ్యాన్ కమిటీ సభ్యులు, నాగేనాయక్, బీరే వేణు, నిమ్మలశ్రీధర్,వెలుగు సిబ్బంది, యానిమేటర్లు, సోమశేఖర్, భరత్ కుమార్, శ్రీశైలం శ్రీనివాసులు,కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్థానికానికి లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి

తాడేపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు నామినేషన్ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అన్ని దశల్లో న్యాయపరమైన అండ అందించేందుకు పార్టీ లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. గత రెండున్నరేళ్లుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు లీగల్ సెల్ గట్టిగా అండగా నిలిచిందని అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకునేలా సహకరించాలని సూచించారు. నామినేషన్ల దాఖలు, స్క్రూటినీ, పోలింగ్ సందర్భంగా ఎదురయ్యే సమస్యలపై వెంటనే స్పందించే వ్యవస్థ ఉండాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అన్నింటిలోనూ విఫలమై సజావుగా స్థానిక ఎన్నికలు జరిగితే వైఎస్సార్సీపీని ఎదుర్కోలేమన్న కారణంతో పోలీసులను, అధికారులను ఉపయోగించి అక్రమ కేసులు, వేధింపుల ద్వారా భయభ్రాంతులకు గురిచేసినా ధీటుగా ఎదుర్కొనేందుకు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని లీగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చోట న్యాయవాదులను అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా సెంట్రల్ ఆఫీస్‌లో లీగల్ వార్‌రూమ్ తరహా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. లీగల్ సెల్ నాయకులు టీమ్ స్పిరిట్‌తో పనిచేయాలని, యువ న్యాయవాదులతో పాటు పార్టీ పట్ల సానుభూతి కలిగిన అనుభవజ్ఞులైన న్యాయవాదుల సేవలను కూడా వినియోగించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేసేలా అవసరమైన న్యాయ సహకారం అందించాలని కోరారు. అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్ఓసీలు, పోలీస్ క్లియరెన్స్ తదితర పత్రాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లీగల్ సెల్ ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలన్నారు. నామినేషన్లను అడ్డుకునే ప్రయత్నాలు జరిగితే వెంటనే న్యాయపరంగా స్పందించాలని సూచించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లా స్థాయి లీగల్ నాయకులు పూర్తి సమయం కేటాయించి పార్టీ అభ్యర్థులకు బ్యాక్‌బోన్‌గా నిలవాలని కోరారు. నియోజకవర్గ స్థాయి లీగల్ సెల్ అధ్యక్షులు పార్టీ ఇన్‌చార్జులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు.

ముందస్తు కార్యాచరణ అవసరం: లేళ్ల అప్పిరెడ్డి

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికలు, ఉప ఎన్నికల సమయంలో పార్టీ కార్యకర్తలకు లీగల్ సెల్ అందించిన సహకారాన్ని అభినందించారు.

బాలికల ఆరోగ్య భద్రతకు హెచ్‌పీవీ టీకా



ప్రొద్దుటూరు, అక్టోబర్ 3, (సీమవార్త): సాయంత్రం. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యతపై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్‌వీవీ హైస్కూల్‌లోని అమృత గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. గీత హెచ్‌పీవీ వైరస్, దాని వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, వ్యాక్సిన్ ద్వారా లభించే రక్షణపై వివరించారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) కొన్ని రకాల ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని, అవి దీర్ఘకాలం కొనసాగినప్పుడు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు మరికొన్ని క్యాన్సర్లకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. వైరస్ సోకకముందే వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మెరుగైన రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన వయస్సులో బాలికలకు హెచ్‌పీవీ టీకా ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. వ్యాక్సిన్‌పై ఉన్న అపోహలను నమ్మకుండా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందించే శాస్త్రీయ సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 16 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా. మధుకుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు అమరనాథ్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



సోమందేపల్లి అక్టోబర్ 3 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి ఓంకార్ ఆదేశాల మేరకు పాఠశాలలో గల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 38 విద్యార్థులకు ఉచిత అద్దాలకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున, ఆరోగ్య పర్యవేక్షకుడు రవీంద్ర, ఏఎన్ఎంలు జ్యోతి, ఆశావర్కర్లు నిరోషా, రజియా, అశ్విని, భారతి, మల్లేశ్వరి, రత్నమ్మ లు పాల్గొన్నారు.

ఆకలి తీర్చడమే లక్ష్యం.. ఐదేళ్లుగా అన్నదాన సేవ

ప్రొద్దుటూరు, అక్టోబర్ 3, (సీమవార్త): సాయంత్రం. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించాలనే సంకల్పంతో పట్టణ టీడీపీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ చేపట్టిన అన్నదాన సేవ ఐదేళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతోంది. ప్రతి శనివారం, పౌర్ణమి రోజున మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రయాణికులు, నిరుపేదలు, వృద్ధులు, కార్మికులు తదితరులకు భోజనం అందించారు. ఐదేళ్లుగా ఎలాంటి విరామం లేకుండా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, నల్లం రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
శనివారం 3
అక్టోబర్ 2026

జల్‌జీవన్ మిషన్ సభను విజయవంతం చేయాలి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 3, (సీమవార్త సాయంకాలం): ప్రొద్దుటూరు జమ్మలమడుగు బైపాస్ వద్ద సోమవారం నిర్వహించనున్న జల్‌జీవన్ మిషన్, పల్లె పండుగ--3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వైఎంఆర్ కాలనీలోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మదనపల్లెలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, హార్టికల్చర్ రంగంలో భారీ పెట్టుబడులకు అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా గాలేరు--నగరి, హంద్రీ--నీవా, మైలవరం, గండికోట ప్రాంతాలకు నీరు అందుతున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కూటమి ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉందన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఈ నెల 5న జరగనున్న కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీడీపీ నాయకులు టప్పా మహబూబ్‌బాషా, ఆవుల రాజేశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్ రామసంజీవరెడ్డి, ద్వారశ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ లెవెల్ రెజ్లింగ్ లో... ఆ ముగ్గురు చరణ్ లు సెలెక్ట్.

.... స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లో సత్తా.

.....రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు... గోరంట్ల హై స్కూల్ విద్యార్థుల ఎంపిక



గోరంట్ల అక్టోబర్ 3. సీమ వార్త సాయంత్రం. ఆర్థిక ఇబ్బందులు, పరిమిత వనరులు తమ లక్ష్యానికి అడ్డంకులు కాకుండా క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ముందుకు సాగిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గోరంట్ల విద్యార్థులు రెజ్లింగ్ క్రీడలో సత్తా చాటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.అనంతపురంలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ అండర్ -19 రెజ్లింగ్ జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు, తల్లిదండ్రులకు, గోరంట్ల ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థుల్లో భాగంగా ఓం చరణ్, చరణ్ రాజ్, చరణ్ లు తమ సత్తా చాటుకున్నారు.సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఈ విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ, అందుబాటులో ఉన్న పరిమిత సౌకర్యాలతోనే కఠోరంగా సాధన చేసి ఈ స్థాయికి చేరుకున్నారు. వారి పట్టుదల, క్రీడపై ఉన్న ఆసక్తి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వారికి విజయాన్ని అందించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఈశ్వర్ ప్రసాద్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థుల ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కావు. సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణ, నిరంతర సాధన ఉంటే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం రాష్ట్రస్థాయిలో రాణించగలరు. మా విద్యార్థులు సాధించిన ఈ విజయం మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది" అని అన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్లు కమళ్ళ భాష, అజీమ్ భాష తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా తమ ప్రతిభను చాటి పతకాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గోరంట్ల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అంగన్ వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవం..
కేంద్ర పథకాలపై అవగాహన



తాడిపత్రి, అక్టోబర్ 3 సాయంత్రం (సీమ వార్త): తాడిపత్రి ప్రాజెక్టు పరిధిలోని రెడ్డివారి పాలెం అంగన్ వాడీ కేంద్రంలో శనివారం అంగన్ వాడీ ఉత్సవం మరియు పోషకాహార మాసోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగం రెడ్డి అంకల్ రెడ్డి హాజరై మాట్లాడారు. తల్లులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, స్వచ్ఛ భారత్, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, సుకన్య సమృద్ధి యోజన, అంగన్ వాడీ సేవల గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ , బీజేపీ యువమోర్చా అధ్యక్షులు రంగనాయకులు, రూరల్ మండల అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, ఐసీడియస్ సూపర్ వైజర్, అంగన్ వాడీ టీచర్లు, ఎయన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

సోమందేపల్లి అక్టోబర్ 3 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి ఓంకార్ ఆదేశాల మేరకు పాఠశాలలో గల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 38 విద్యార్థులకు ఉచిత అద్దాలకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున, ఆరోగ్య పర్యవేక్షకుడు రవీంద్ర, ఏఎన్ఎంలు జ్యోతి, ఆశావర్కర్లు నిరోషా, రజియా, అశ్విని, భారతి, మల్లేశ్వరి, రత్నమ్మ లు పాల్గొన్నారు.

ఓటమి ఎరుగని ఆటతీరుతో జాతీయ వేదికపై సత్తా చాటనున్న తాడిపత్రి కుర్రాడు

అనంతపురం జిల్లాకు సిల్వర్.. తాడిపత్రికి గోల్డెన్ ఛాన్స్ - ఢిల్లీకి కృష్ణ సుధీంద్ర



తాడిపత్రి, అక్టోబర్ 3 సాయంత్రం (సీమ వార్త): తాడిపత్రి పట్టణ మెయిన్ బజార్ కు చెందిన యువ చెస్ క్రీడాకారుడు సముద్రాల వెంకట కృష్ణ సుధీంద్ర ఓటమి ఎరుగని ఆటతీరుతో జాతీయ స్థాయికి ఎంపికై జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశాడు. అక్టోబర్ 1న జరిగిన ఆంధ్రప్రదేశ్ యస్ జిఫ్ యు-19 ఓపెన్ చెస్ ఛాంపియన్షిప్ 2026 లో 5 రౌండ్లు ఆడి ఎక్కడా ఓడిపోకుండా 4.5 పాయింట్లు సాధించాడు. ఈ ప్రతిభతో ఈనెల 23 నుంచి 28 వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయ పోటీలకు ఏపీ రాష్ట్ర ప్రతినిధిగా ఎంపికయ్యాడు. అక్టోబర్ 2న జరిగిన యస్ జిఫ్ యు-19 టీం ఛాంపియన్ షిప్ లో అనంతపురం జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ కైవసం చేసుకుంది. జట్టు సభ్యులందరూ సమిష్టిగా రాణించడంతో ఈ విజయం సాధ్యమైందని నిర్వాహకులు తెలిపారు.

తండ్రే గురువు.. తనయుడే శిష్యుడు:

ఈ విజయం వెనుక తండ్రి, ప్రముఖ చెస్ కోచ్ సముద్రాల వెంకట సురేంద్రనాథ్ నిరంతర శిక్షణ, మార్గదర్శకత్వం ఎంతో కీలకం. చిన్న వయస్సు నుండే క్రమశిక్షణతో కూడిన శిక్షణ, ప్రతిరోజూ సాధన, ఓపెనింగ్స్, మిడిల్ గేమ్, ఎండ్ గేమ్ వ్యూహాలపై ప్రత్యేక దృష్టి సారించి తీర్చిదిద్దారు. తమ కుమారుడు జాతీయ స్థాయికి ఎంపిక కావడం, జిల్లా జట్టు రజత పతకం సాధించడం పట్ల తండ్రి సురేంద్రనాథ్, తల్లి సముద్రాల మమత హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే చెస్ లో కృష్ణ సుధీంద్ర చూపిస్తున్న పట్టుదల, ఏకాగ్రత అభినందనీయమని, ఢిల్లీలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని క్రిష్ చెస్ అకాడమీ కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

పరుగుతో పాటు పచ్చదనం...
గాంధీ జయంతికి వినూత్న సందేశం

విజయవాడలో 21 కి.మీ స్వచ్ఛ ఆంధ్ర రన్... రన్నర్స్ కు మొలకల పంపిణీ



తాడిపత్రి, అక్టోబర్ 3 సాయంత్రం (సీమ వార్త): రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడలో స్వచ్ఛ ఆంధ్ర మిషన్ లో భాగంగా 21 కిలోమీటర్ల రన్నింగ్ పోటీని ఘనంగా నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రన్నర్స్ నుండి విశేష స్పందన లభించింది. పరిగెత్తడం ద్వారా ఆరోగ్యంతో పాటు పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు బివిఎస్ ప్రసాద్ రెడ్డి రన్నింగ్ లో పాల్గొన్న రన్నర్స్ కు, వాలంటీర్లకు మొలకలను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ కు బదులు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ భారత్ ను నిర్మించాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న ప్రతి ఒక్కరూ మొలకను తీసుకెళ్లి తమ ఇంటి వద్ద నాటుతామని ప్రతిజ్ఞ చేశారు.

ప్రాణవాయువుకు తాళం.. ప్రాణాపాయానికి తాళం..!

ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపయోగంగా ఆక్సిజన్ ప్లాంట్

కరోనా సమయంలో కోట్లతో ఏర్పాటు.. నేడు మూత.. లక్షలు పెట్టి బయట కొనుగోలు



తాడిపత్రి, అక్టోబర్ 3 సాయంత్రం: కోట్ల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ప్రాణవాయువు (ఆక్సిజన్) ప్లాంట్ తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రి (సిహెచ్ సి) లో తాళం వేసిన గదికే పరిమితమై నిరుపయోగంగా మారింది. కరోనా మహమ్మారి సమయంలో రోగుల ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి లో ఆక్సిజన్ ప్లాంట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేశాయి. తాడిపత్రి సిహెచ్ సి లో కూడా "ప్రాణవాయువు" పేరుతో ఈ ప్లాంట్ ను అప్పట్లో ఘనంగా ప్రారంభించారు. అయితే కరోనా తగ్గిన తర్వాత అధికారుల నిర్లక్ష్యంతో ఈ ప్లాంట్ పూర్తిగా మూతపడింది. ప్రస్తుతం ప్లాంట్ చుట్టూ గేటుకు తాళం వేసి, దుమ్ము పట్టి, నిర్వహణ లేకుండా వదిలేశారు.

లక్షల దుబారా:

ఈ ప్లాంట్ పనిచేస్తే ఆసుపత్రికి అవసరమైన ఆక్సిజన్ అక్కడే ఉత్పత్తి అవుతుంది. కానీ అది పనిచేయకపోవడంతో ఆసుపత్రి యాజమాన్యం ప్రతినెలా బయట ప్రైవేట్ ఏజెన్సీల నుండి లక్షల రూపాయలు వెచ్చించి ఆక్సిజన్ సిలిండర్లను కొనుగోలు చేస్తోంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు తీవ్ర భారం పడుతోంది. ప్రతి ఏటా ప్లాంట్ నిర్వహణకు నిధులు మంజూరవుతున్నా అవి ఏమవుతున్నాయని, ఈ నిధుల వినియోగంపై విచారణ జరపాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేంద్ర ను వివరణ కోరగా, హాస్పిటల్ గదులు ఏర్పాట్లు పూర్తి కాలేదని, టెక్నికల్ సమస్య ఉందని, ఉన్నతాధికారులకు నివేదించామని సమాధానం ఇచ్చారు. ఇప్పటికైనా స్పందించి ప్లాంట్ ను పునరుద్ధరించకపోతే జిల్లా కలెక్టర్ కు, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానిక ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

దసరా వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 3, (సీమవార్త సాయంకాలం) : దసరా పర్వదినాలను పురస్కరించుకుని ప్రొద్దుటూరు, పోట్లదుర్తిలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. ప్రొద్దుటూరు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. సంఘం అధ్యక్షులు బుశెట్టి రామమోహన్‌రావు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవి, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. అలాగే పోట్లదుర్తి గ్రామంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి పిరమిడ్ ధ్యాన మహాక్షేత్రం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ధ్యాన దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమానికి హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. దసరా సందర్భంగా నిర్వహించే శరన్నవరాత్రి, ధ్యాన దసరా వేడుకలకు భక్తుల నుంచి విశేష స్పందన లభించేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ ప్రతినిధులు, కమిటీ సభ్యులు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే గేయంగా పనిచేయాలి టిడిపి అబ్జర్వర్ సుధాకర్



మడకశిర అక్టోబర్ 3 సీమ వార్త సాయంత్రం. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్క టిడిపి నాయకుడు కార్యకర్త పరిచయాలని నియోజకవర్గ అబ్జర్వర్ సుధాకర్ తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం రత్నగిరి, గుడ్డుగుర్కి ,టీడీపీ నాయకులతో అబ్జర్వర్ సుధాకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై మడకశిర అబ్జర్వర్ సుధాకర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రొల్లా సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించారు. అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేసి, కార్యకర్తల సమస్యయంతో పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని సుధాకర్ సూచించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్. గురుమూర్తి, ఏపీఐసీ డైరెక్టర్ రామకృష్ణ, బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి యం పాండురంగప్ప, క్లస్టర్ ఇంచార్జ్ మంజు, మండల క్లస్టర్ కో కన్వీనర్ మారుతి, సింగల్ విండో డైరెక్టర్ భరత్, నాగరాజు, మాజీ ఎంపీపీ కిష్టప్ప,తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.



మడకశిర అక్టోబర్ 3 సీమ వార్త సాయంకాలం వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమన్వయకర్త వీరలక్కప్ప తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులకు ఐడి కార్డుల పంపిణీ చేశారు. పట్టణం లోని 1 వ వార్డ్ నుంచి 6 వ వార్డ్ వరకు మల్లేకనహల్లి లో వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త . ఈరలక్కప్ప, సి ఈ సి సభ్యులు మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైసి.గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులకు ఐడి కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, పట్టణం ప్రతి వార్డులలో పార్టీ కార్యక్రమాలను మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు,అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, మడకశిర మండల అధ్యక్షులు కల్లుమరి శ్రీరాములు, పట్టణ అధ్యక్షులు ఓంకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, వైఎస్ఆర్సీపీ నాయకులు నరసింహారెడ్డి, బేఖరి నాగరాజు, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, జిల్లా విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి వసింభేగ్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి,మాజీ కౌన్సిలర్ల సిద్దప్ప, ఫకృద్దీన్ భాష, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను,పట్టణ పబ్లిసిటీ అధ్యక్షులు రఘునందన్, పట్టణ యువజన అధ్యక్షులు ఖా.బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శులు సురంగాల నాగరాజు,బాలకృష్ణారెడ్డి, నాగభూషణ రెడ్డి, వెంకట రంగారెడ్డి,పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరిష్, పంచాయితీ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి,మరియు నాయకులు వద్రపాలెం శ్రీనివాసులు,మాజీ డీలర్లు చిపులేటి చంద్ర,మారుతి, డెకరేషన్ రమేష్,చంద్రశేఖర్,శివనయక్, నరసింహులు, దీూాలు రాజారెడ్డి, టైలర్ వెంకటేష్, మంజునాథ్, ప్రసాద్, రమేష్, రాజు, కృష్ణారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, వేణుగోపాల్, నవీన్, వెంకటేష్,చంద్రశేఖర్, నరసింహ స్వామి,నరేష్,శివ, చౌటిపల్లి నాగరాజు, తదితర పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881